హైదరాబాద్ వార్త





ఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి

## అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ట భారతదేశ పునర్నిర్మాణానికి సంకేతం

**కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి**

బేగంపేట జనవరి 22, ప్రభాతవార్త : అయోధ్యలో నేడు జరిగిన రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ట భారతదేశ పునర్నిర్మాణానికి సంకేతమని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం అయోధ్యలో బాలరాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామభక్తులందరికీ నమస్కారాలు తెలియజేసారు. ఈ రోజు ప్రపంచ చరిత్రలోనే గొప్ప ఆధ్యాత్మిక కార్యక్రమం భారత్‌లో జరుగుతుందన్నారు. అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట కోసం 150 కోట్ల మంది ప్రజలు కులాలు, ప్రాంతాలకు అతీతంగా ఎదురు చూస్తున్నారని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్నారని ఆయన అన్నారు. దేశంలో ఏ పట్టణానికి, గ్రామానికి వెళ్లినా రామనామం జపిస్తున్నారని, అయోధ్యలోని రామమందిరంలో బాలరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని కోట్లాది మంది ప్రజలు లైవ్‌లలో వీక్షించడం ఎంతో పుణ్యఫలమని అన్నారు. వేలాది మంది సాధు సంతులు, ప్రజల ప్రాణత్యాగం, పోరాటాల ద్వారా నేడు అయోధ్యలో రామమందిరం నిర్మాణం సాకారమైందన్నారు. నేడు దేశంలోని పసిపిల్లల నుంచి వృద్ధుల వరకు రామనామాన్ని జపిస్తూ మహా క్రతువులో భాగస్వాములవడం చూస్తుంటే దేవుడు ఇచ్చిన ఆశీస్సులుగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో పాటు మహంకాళీ జిల్లా అధ్యక్షులు బూర్గుల శ్యాంసుందర్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధరరెడ్డి, రాంగోపాల్‌పేట కార్పోరేటర్ చీరె సుచిత్ర, సీనియర్ నాయకులు చీరె సత్యనారాయణ (శ్రీకాంత్), వజనాల దయానందరావు పాల్గొన్నారు.

## తండ్రిపై గన్ ఎక్కుపెట్టిన తనయుడు

అల్వాల్, జనవరి 22 ప్రభాతవార్త: మత్తులో తండ్రిపై ఓ సుపుత్రుడు గన్‌ను ఎక్కుపెట్టిన సంఘటన అల్వాల్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సుభాష్‌నగర్‌లో నివాసం ఉంటున్న టోనీ థామస్ ఆర్మీ రిటైర్డ్ ఉద్యోగి కాగా ప్రస్తుతం ప్రైవేటు సెక్యూరిటీ విభాగంలో పని చేస్తున్నాడు. సెక్యూరిటీ ఉద్యోగం కోసం గతంలో లైసెన్స్ డబుల్ బ్యారెల్ గన్‌ను తీసుకున్నాడు. గన్ రెన్యూవల్ 2014లో ముగిసినా ప్రభుత్వానికి సరెండర్ చేయక పోగా ఇంటి వద్దన ఉంచుకున్నాడు. ఇదిలా ఉండగా థామస్ కుమారుడు డోమ్(30) మాదక ద్రవ్యాలకు బానిస. నిత్యం ఇంట్లో కుటుంబ సభ్యులుతో గొడవకు దిగేవాడు. ఇటీవలే అతను రిహాబిలేషన్ సెంటర్‌ను నుంచి వచ్చాడు. ఆదివారం రాత్రి తండ్రీ కొడుకులు మధ్య తీవ్ర స్థాయిలో వాదోప వాదాలు జరిగాయి. మత్తులో ఉన్న డోమ్ ఇంట్లో ఉన్న గన్‌ను తీసి తండ్రిపై ఎక్కు పెట్టడం జరిగింది. భయాందోళనలకు గురైన థామస్ భార్య 100కు ఫోన్ చేసింది. రంగంలోకి దిగిన పోలీసులు తండ్రీ కొడుకులను అరెస్టు చేసి గన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా ఇంట్లో గన్‌ను ఉంచుకున్నందుకు థామస్‌పై కేసు నమోదు చేసి తండ్రీ కొడుకులు ఇద్దరిని పోలీసులు సోమవారం రిమాండ్‌కు తరలించారు.

## స్వతంత్ర ఎంపీ అభ్యర్థులుగా గెలిపించండి

**ప్రొ. గాలి వినోద్‌కుమార్**

తార్నాక, జనవరి 22 ప్రభాతవార్త: స్వాతంత్ర ఎంపీ అభ్యర్థులుగా నాగర్‌కర్నూల్ నుంచి బర్రెలక్కను, వరంగల్ నుంచి నన్ను గెలిపించాలని ఒ.యూ ప్రొ.గాలివినోద్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై న్యాయవాది శ్రీశైలం రాసిన వేదభూమిలో అనే పాటను సోషల్ మీడియా ఫేమ్ బర్రెలక్క అలియాస్ శిరీషతో కలిసి ఆయన ఒ.యూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొ.గాలి వినోద్‌కుమార్ మాట్లాడుతూ బర్రెలక్క ఈ పాటలో నటిస్తుంచండం సంతోషం అన్నారు. ఆమె నటించడం మహిళాలోకానికి స్ఫూర్తి అన్నారు. నిజాయితీ, నిబద్ధతకు మారు పేరు అయినా బర్రెలక్కను, తనను పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపిగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## ఉత్సాహంగా 10కె రిలే రన్



హైదరాబాద్, జనవరి 22, ప్రభాత వార్త: మానసిక, శారీరక ఆరోగ్యం కొరకు పరుగు ఎంతగానో మేలు చేకూరుస్తుందని సూపర్‌సర్వేసెస్, హోగర్ కంట్రోల్ వైస్ ప్రెసిడెంట్ జి.రవీంద్రన్ అన్నారు. ఈమేరకు గచ్చిబౌలిలోని బాలయోగి స్టేడియంలో నిర్వహించే ఫిట్రై రిలే 10కేరన్‌ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.

# బాల రామమయం

## ఆధ్యాత్మిక పులకింతతో మురిసిపోయిన మహానగరం

- భాగ్యనగరంలో ఆధ్యాత్మిక శోభ
- జైశ్రీరామ్ నినాదాలతో మారుమ్రోగిన నగర వీధులు
- అయోధ్యలో రాములోరి అపూర్వ ఘట్టాన్ని బిగ్‌స్క్రీన్‌ల ద్వారా వీక్షించిన భక్తులు
- ఇంటి ముందు ముగ్గులు.. వెలిగిన ప్రమిదలు
- రామ భజనలు, పల్లకి సేవలు, అన్నదానాలు







అయోధ్య ఆలయంలో రామలల్లా విగ్రహం 'ప్రాణప్రతిష్ట' అపూర్వ ఘట్టం అవిష్కృతమైన వేళ భాగ్యనగరం ఆధ్యాత్మిక వాతావరణంలో వెల్లివిరిసింది. శ్రీరామనామ స్మరణతో వీధులన్నీ మారమ్రోగాయి. జై శ్రీరామ్, జైజై శ్రీరామ్, జైభోలో శ్రీరామచంద్రభగవాన్‌కీ జై అంటూ చిన్నపెద్ద తేడా లేకుండా నినాదాలతో వీధులన్నీ దద్దరిల్లాయి. దీంతో నగరంలో రామనామంతో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. బాలరాముడి దర్శనంతో నగరం పులకించిపోయింది. నగరంలో దాదాపు అన్ని ప్రాంతాలలో శ్రీరాముడి శోభాయాత్రలు, అన్నదాన కార్యక్రమాలు మునుపెన్నడూ లేని విధంగా స్వచ్ఛంద సంస్థలు, ట్రస్టీల నిర్వాహకులు పెద్దసంఖ్యలో తమ భక్తిప్రపత్తులను చాటుకున్నారు.



హైదరాబాద్, జనవరి 22 ప్రభాతవార్త: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఇంట ఐదు దీపాలు వెలిగించి 'రామజ్యోతి'తో పాల్గొన్నాయి. ఆలయ స్థాపనకు దారితీసిన 500 ఏళ్ళ పోరాటానికి నివాళిగా ఐదుదీపాల వెనుక ప్రతీక. కాగా కొన్ని స్వచ్ఛంద సంస్థలు అయోధ్యలో జరిగే ఆ మహాఘట్టాన్ని ప్రజలందరు ప్రత్యక్షప్రసారం ద్వారా చూసే విధంగా భారీ ఎల్ఈడీ స్క్రీన్‌లను అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో పాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలోని కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం, అమ్మపల్లిలోని శ్రీరామచంద్రస్వామి దేవాలయం, మెట్టుగూడలోని శ్రీరామ మందిర్, వివేక్‌నగర్‌లోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం, మంగల్‌హాట్‌లోని శ్రీరాములవారి ఆలయం, కిషన్‌బాగ్‌లోని శ్రీకృష్ణ దేవాలయం, అత్తాపూర్‌లోని కాళాహనుమాన్ దేవాలయం, కార్వాన్‌లోని కేసరి హనుమాన్ దేవాలయం, జియాగూడలోని రంగనాథస్వామి దేవాలయం, హాయత్‌నగర్‌లో శ్రీ రంగనాథస్వామి, చంద్రాయణగుట్టలోని చెన్నకేశవ స్వామి దేవాలయం, ఔటర్‌రింగ్‌రోడ్ మంచిరేవుల వద్ద ఉన్న వేణుగోపాలస్వామి దేవాలయం, నానక్‌రామ్‌గూడలోని శ్రీ రంగనాథస్వామి దేవాలయం, ఇస్కాన్ దేవాలయం, రాజ్‌పాల్ నగరంలోని రామ్‌మందిర్, ఫిలింనగర్, కోఠిలోని జగన్నాథస్వామి ఆలయాలు, ఇస్కాన్ టెంపుల్, చిలుకూరు

మిగతా సిటీ 3వ పేజీలో









పూజలు, హోమాలు, రామభజనలు ఘనంగా జరిగాయి. నగరంలోని రామాలయాలు, హనుమాన్ దేవాలయాలన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి. అయోధ్యలో అభిజిత్ లఘ్నంలో బాలరాముడి ప్రాణప్రతిష్ట కార్యక్రమం అద్భుత ఘట్టానికి గడియలు పడగానే ఆలయాలలో ఘంటానాదం ప్రారంభమవడంతో ఆలయాలన్నీ రామనామంతో మారుమ్రోగుతున్నాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు ఆలయాలను శుద్ధి చేసే కార్యక్రమాన్ని నిర్వహించి వేడుకలను నిర్వహించారు. కాషాయ జెండాలతో భారీ ర్యాలీలు నిర్వహించారు. రాముడు, సీత, హనుమంతుడి వేషధారణలతో చిన్నారులు, విద్యార్థుల వేషధారణలు అందరిని ఆకట్టుకున్నాయి.

## ముగిసిన రాజీవ్ గాంధీ క్రికెట్ మ్యాచ్



విన్నర్స్‌కు బహుమతులు ప్రదానం చేస్తున్న తుమ్మల నాగేశ్వర్‌రావు, చిత్రంలో వి.హనుమంతరావు తదితరులు

సైఫాబాద్, జనవరి 22 ప్రభాతవార్త: 43వ రాజీవ్‌గాంధీ ఆల్ ఇండియా యు-19 టి-20 క్రికెట్ ఛాంపియన్ షిప్ సిఎఫ్ఐ ఛైర్మన్ వి.హనుమంతరావు ఆధ్వర్యంలో విజయవంతంగా ఆదివారం రాత్రి ఎల్‌బి స్టేడియంలో ముగిశాయి. ఈ పోటీలలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలను, క్రీడాకారుల వెన్నంటి ఉండి ప్రోత్సహిస్తున్న వి.హనుమంతరావును అభినందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి నుంచి క్రీడలకు ప్రోత్సహం అందిస్తున్నదని చెప్పారు. వి.హనుమంతరావు విజ్ఞప్తి మేరకు రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా మైదానాల ఏర్పాటుకు సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి కృషి చేస్తానని చెప్పారు. వి.హనుమంతరావు మాట్లాడుతూ జీవితంలో క్రీడలది ప్రముఖ పాత్ర ఉంటుందని, అన్ని రకాల క్రీడాకారులకు ప్రభుత్వం చేయూత నివ్వాలని కోరారు. ఎల్‌బి స్టేడియంలో రాత్రి జరిగిన ఫైనల్ మ్యాచ్ ఎంతో రసోత్తరంగా జరిగింది. ఫైనల్స్‌లో హైదరాబాద్ జట్టుతో క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటిపడింది. ఈ పోటిలు క్షణం, క్షణం ఉత్కంఠనున రేపాయి. చివరికి హైదరా బాద్ జట్టు విజయం సాధించింది. విన్నర్స్‌కు, రన్నర్స్‌కు మంత్రి తుమ్మల బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్యేలు గడ్డం వినోద్‌కుమార్, బల్మూరి వెంకట్, ఆర్గనైజింగ్ సెక్రటరీ షంబుల శ్రీకాంత్‌గౌడ్, సయ్యద్ సాధిక్‌భాషా, అమర్‌జిత్‌కుమార్, ఆది అవినాష్ పాల్గొన్నారు

## కిడ్నీ రోగుల కోసం గాంధీ ఆస్పత్రి

సికింద్రాబాద్, జనవరి 22 ప్రభాతవార్త: సికింద్రాబాద్ గాంధీ దవాఖాన అందిస్తున్న వైద్య సేవలతో కేవలం నిరుపేదలకే కాకుండా ధనికవర్గాలకు కూడా వరంగా మారింది. గతకొద్ది కాలంగా గాంధీ దవాఖాన ఏర్పాటు చేసుకున్న వైద్య పరికరాలు, నిపుణులైన వైద్యుల కారణంగా గాంధీ దవాఖాన ఇప్పుడు కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా మాత్రమే కాకుండా అంతకు మించిన సేవలు అందిస్తూ కార్పొరేట్ ఆస్పత్రులకు కూడా ఆదర్శంగా తయారైంది. అనేక రోగాలకు సంబంధించి కేసులను ఛాలెంజింగ్‌గా తీసుకొని ఇక్కడి వైద్యులు అత్భుతమైన వైద్య సేవలు అందించి మంచి, మంచి మల్టీస్పెషాలిటీ ఆస్పత్రులనే తలదన్నే రీతిలో ఔరా అనిపిస్తున్నారు. ఒకప్పుడు గాంధీ ఆస్పత్రి అంటేనే మరణాలను చిరునామాగ భావించే ఆస్పత్రి నేడు కొన ఊపిరితో వచ్చిన వారికి కూడా సంజీవనిలా మారింది. కేవలం కొన్ని మల్టీస్పెషాలిటీ ఆస్పత్రులలో మాత్రమే లభించే ప్రత్యేక వైద్య సేవలు సికింద్రాబాద్ గాంధీఆస్పత్రిలో ఇప్పుడు లభిస్తుండడం గమనార్హం.

**కిడ్నీ రోగుల కోసం..** సికిందాబ్రాద్ గాంధీ ఆస్పత్రి కిడ్నీరోగులకు వరంగా మారింది. కార్పొరేట్ ఆస్పత్రులలో అందించే కిడ్నీ మార్పిడీలు గాంధీ దవాఖానలో కూడా విస్తృతంగా జరుపుతున్నారు. ట్రాన్స్‌ప్లాంట్స్ చేయడమే కాకుండా వారికి మందులు కూడా ఉచితంగా అందజేస్తున్నారు. ట్రాన్స్‌ప్లాంట్స్ తరువాత రోగికి జీవితకాలం మందులను కూడా ఉచితంగా అందజేస్తారు. వీరు అందించే మందులు కొనాలంటే సంవత్సరానికి రూ. లక్షల్లో ఖర్చు అవుతుంది. మనిషి జీవించడానికి మన శరీర భాగాల్లో కిడ్నీలు కూడా ఎంతో ముఖ్యమైనవి. అవి పాడైతే ప్రాణాలకు గ్యారంటీ లేనట్లే. శరీరంలోని ఫ్లూయిడ్స్ నుంచి వేస్టేజ్, మలినాలను, అవసరం లేని నీటి శాతాన్ని కిడ్నీలు ఫిల్టర్ చేసి మూత్రం ద్వారా బయటికి పంపిస్తాయి. మన శరీర భాగాల్లో కూడా కిడ్నీలు అత్యంత ప్రధానమైనవి. వీటి అవసరం మన శరీరానికి చాలా ఉంటుంది. ఈమధ్య జరుగుతున్న అసాధారణ మరణాల్లో, అనారోగ్య కారణాల వల్ల మృతిచెందుతున్న వారిలో కిడ్నీ సమస్యలు అధికంగా ఉంటున్నాయి. ఈ విషయాన్ని ఇండియన్ కౌన్సిల్ ఫర్

మిగతా సిటీ 3వ పేజీలో



బండ్లగూడ కార్పోరేషన్‌లోని శ్రీ శారదాదామంలో సీతారామాంజనేయ వేషధారణలో అలరించిన చిన్నారులు

## రామ నామామృతంతో మార్మోగిన గ్రామాలు

**టీవీలకే హత్తుకుపోయిన ప్రజలు**

**నిర్మానుష్యంగా మారిన రోడ్లు**

గండిపేట మండలంలోని గ్రామాలన్నీ "రామ నామామృతంతో" మారుమ్రోగిపోయాయి. సోమవారం ప్రసార సాధనాలలో ప్రత్యక్ష ప్రసారం అయిన అయోధ్యలో జరిగిన బాల రాముడి విగ్రహ ప్రతిష్టానోత్సవ వేడుకలను చిన్నా, పెద్ద, ఆడ,మగ అందరూ ఎగబడి చూశారు. తమ ఇళ్లు, గుడులన్నీ శుభ్రం చేసుకొని రాముడి కళ్యాణాలు నిర్వహించి బాల రాముడి భక్తి సాగరంలో మునిగి తేలారు. ఏ ఇంటిపైన, ఏ బండిపైన చూసినా శ్రీరాముడి కాషాయ ధ్వజాలే కనిపించాయి. ఉదయం వేళల్లో రోడన్నీ యువకులు జైశ్రీరాం... జైజై శ్రీరాం... రామ లక్ష్మణ జానకీ, జైబోలో హనుమాన్‌కి అన్న నినాదాలు వినిపించాయి. ఎవరిని ఎవరు పలుకరించినా రాం... రాం...అన్న మాటలే వినిపించాయి. ఫోన్‌లను లిఫ్ట్ చేసినప్పుడు సైతం హాలో అనడానికి బదులుగా జైశ్రీరాం అన్న మాటలు వినబడ్డాయి. ప్రత్యక్ష ప్రసారం ద్వారా బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు తిలకించేందుకు హిందువులంతా టీవీలకే హత్తుకు పోయారు.

(ప్రభాతవార్త - నార్సింగి)

## 24న అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలి

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త: జిల్లా అధికారులందరూ వారి శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారంతో 24న ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్వహించే సమీక్షా సమావేశానికి హాజరు కావాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమూవేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులందరూ తమ శాఖలకు సంబందించిన సమాచారంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా సమాధానం చెప్పాలని సూచించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు ఏస్థాయిలో ఉన్నాయో వాటి వివరాలు తెలుసుకోవాల్సిందిగా కోరారు. పనులు పూర్తియి ప్రారంభానివి సిద్ధంగా ఉన్న వాటిని ఎంతశాతం మేరకు పనులు పూర్తి అయిన విషయాన్ని తెలుసుకోవడంతోపాటు ఆర్థికపరమైన సమస్యలు ఉంటే తెలుపాల్సిందిగా కలెక్టర్ కోరారు. ఈకార్యక్రమంలో డిఆర్‌వో వెంకటాచారి, ఆర్డీవో సూర్యప్రకాశ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా కొనసాగిన పూజలు

గోషామహల్, జనవరి 22 ప్రభాతవార్త: భారీ పోలీసు బలగాల మధ్య శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్టా వేడుకలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా జరుపుకున్నారు. అయోధ్యలో నిర్మించిన రామ విగ్రహ ప్రాణ ప్రతిష్టాను కుల, మతాలకు అతీతకంగా బస్తీ సంఘాలు, దేవాలయాల ఆద్వర్యంలో నెలకొల్పిన శ్రీరామ ప్రతిమలకు భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. సీతారామలక్ష్మణ, హనుమంతుడి ప్రతిమలను వాహనాలపై అలకరించుకుని జై శ్రీరామ్, జైశ్రీరామ్ అంటూ చిన్నారులు, పెద్దల జేజేకారాల మధ్య శోభయాత్రను పాత నగరంతోపాటు గోషామహల్, నాంపల్లి, కార్వాన్ నియోజకవర్గాలలోని పలు వాడలలో నుంచి యువకులు కాషాయ జెండాలను పట్టుకుని ద్విచక్రవాహనాలపై యువకులు కాషాయ జెండాల ను పట్టుకుని జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేసుకుంటూ మంగళ్‌హాట్, పురానాపూల్, జుమ్మెరాత్ బజార్, ఊరివాడి, చుడీబజార్, బేగంబజార్‌చత్రి, కింాణబజార్, ఫీల్‌ఖానా, బర్తన్‌బజార్, బాలగంగాధర్‌చౌక్, సిద్దింబర్‌బజార్, మహబూబ్ గంజ్, గౌలిగూడచమన్, గౌలిగూడ శ్రీరామమందిరంల మీదుగా కోఠి, సుల్తాన్ బజార్, హన్‌మాన్‌టేకిడి తదితర ప్రాంతాలల్లో ర్యాలీ నిర్వహించారు.

## ఎడ్ల జంగయ్య అక్కన్న మాదన్న మందిరం అభివృద్ధికి కృషి ఎనలేనిది



జంగయ్య విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న తెలంగాణ శాసన మండలి ఉప చైర్మన్ బండప్రకాష్ ముదిరాజ్, మందిరం కమిటి ప్రతినిధులు

యాకుత్‌పుర, జనవరి 22 ప్రభాతవార్త : హరిబౌలిలోని శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి ఆలయ, ప్రార్థన మందిరం అభివృద్ధి కోసం ఎడ్ల జంగయ్య ఎనలేని కృషి చేశారని తెలంగాణ శాసన మండలి ఉప చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ అన్నారు. జంగయ్య వర్ధంతి సందర్భంగా సోమవారం ఆయన జంగయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆలయ కమిటి కోశాధికారి ఎ.సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి ప్యాట్రన్ జి.నిరంజన్, కమిటి ప్రతినిధులు జి.రాజారత్నం, డి.ఇర్.ప్రభాకర్, ఎం.కృష్ణ, చేతన్ సూరి, టి.రమేష్ బాబు, ఎం.విజయ్ కుమార్, ఎస్‌పి క్రాంతి కుమార్, జి.రాజు, గోపాల్, పి.మహేష్, శేఖర్ యాదవ్, ఆర్.రామ్ సింగ్, శుభమ్ అగర్వాల్, సాయినాథ్, ఆర్.అశోక్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.





మోండా మార్కెట్‌లో నిర్వహించిన శ్రీరామ విగ్రహ శోభ యాత్రలో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ తదితరులు, బోయిన్‌పల్లిలోని హన్‌మాన్ దేవాలయంలో బాలరాముడి పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఈటెల రాజేందర్, జంపనప్రతాప్ తదితరులు, పూజల్లో పాల్గొన్న రాజేశ్వరరావు





బేగంపేట డివిజన్ ఎస్పీరోడ్ హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించిన సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని, పత్యేక పూజల్లో పాల్గొన్న మేయర్, వివిధ వేషధారణలో విద్యార్థులు





వెంకటాపురం ఆలయంలో ఎమ్మెల్యే మర్రి, ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అన్నదానం, భక్తులకు అన్నప్రసాధం వడ్డిస్తున్న ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి యెడ్ల రామారావు తదితరులు

# నగరానికి ఆధ్మాత్మిక శోభ.. వాడ వాడల్లో రామనామ స్మరణ

**శ్రీరాముడి ఆదర్శలను ప్రతి ఒక్కరు పాటించాలి : పద్మారావు గౌడ్**

**అడ్డగుట్ట..** శ్రీరాముడి ఆదర్శాలను ప్రతి ఒక్కరు పాటించాలి మాజీ డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ తెలిపారు. అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపనను పురస్కరించుకొని సోమవారం సికింద్రాబాద్ పాట్ మార్కెట్‌లో శ్రీరామ్ యువసేన ఆధ్వర్యంలో బారీ శోభ యాత్రను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, బిజెపి రాష్ట్ర కోశాధికారి విజయ్ సురానా, ఆర్.ఎస్.ఎస్.ప్రతినిధులు గౌతమ్ గాంధీ, ఆనంద్ వ్యాస్, బిజెపి నేత చీర శ్రీకాంత్ సత్య నారాయణ, షేర్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

**రాముడు ధర్మ త్యాగానికి ప్రతిష్ట : ఈటెల రాజేందర్**

రాముడు ధర్మత్యాగానికి ప్రతిష్ట అని, మనిషి అత్యాశతో కాకుండా పవిత్రంగా ఉండాలని మాజీ మంత్రి ఈటెల రాజేందర్ తెలిపారు. అయోధ్య బాలరాముడి ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం బోయిన్‌పల్లి, కంసర బజార్‌లోని హన్‌మాన్ దేవాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, ఆలయ కమిటీ ప్రతినిధులు రాము,శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా చిన్నతోకట్ట హన్‌మాన్ దేవాలయం, దాసాంజనేయ దేవాలయంలో నిర్వహించిన వేడుకల్లో జంపనప్రతాప్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు**

**కెపిహెచ్‌బి కాలనీ..** అయోధ్య శ్రీరామ జన్మభూమిలో శ్రీ బాలరాముని నూతన విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరారావు సోమవారం పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అల్లాపూర్ డివిజన్‌లోని రామారావు నగర్‌లో గల శ్రీశ్రీశ్రీ వినాయక, శివపార్వతి, ప్రసన్నాంజనేయ, నవగ్రహ, నాగదేవత దేవాలయంలో, బోరబండలోని శ్రీరామ, నల్లపోచమ్మ దేవస్థాన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

**శ్రీరాముని భక్తి శ్రద్ధలతో పూజిస్తే అష్టైశ్వర్యాలు టిపిసిసి అధికార ప్రతినిధి సత్యంశ్రీరంగం**

శ్రీరామచంద్రుని భక్తిశ్రద్ధలతో పూజిస్తే అష్టైశ్వర్యాలు కలుగుతాయిన టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. అయోధ్యలో బాలరాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న శుభసందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకుడు గిరిధర్ ఆహ్వానం మేరకు అల్లాపూర్ డివిజన్ న్యూ రామారావు నగర్ కాలనీలో అల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా యాదవ్ ఆధ్వర్యంలో రామారావు నగర్ కాలనీలోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన సీతారాముల కళ్యాణ వేడుకల్లో పిసిసి సభ్యులు, టిపిసిసి అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మూసాపేట డివిజన్‌లో మహేష్‌గౌడ్ ఆధ్వర యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అన్నదాన కార్యక్రమంలో సనత్‌నగర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ పురేందర్ రెడ్డి, బిబ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీ నగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణరాజ్‌పుత్, మూసాపేట డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్లేష్ యాదవ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

**వైష్ణవి మాత ఆలయంలో పూజలు**

**అల్వాల్..** ఆయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం నేపధ్యంలో అల్వాల్ అంతా రామ మయంగా మారింది. యువత బైక్ ర్యాలీలుతో హోరెత్తించగా కాలనీ, బస్తీల సంక్షేమ సంఘాలు ఆధ్వర్యంలో రాములు వారికి ప్రత్యేక పూజలు చేయడంతో పాటుగా అన్నదానం చేశారు. రాములు వారి ప్రాణ పటిష్టను ప్రజలు ప్రత్యక్ష ప్రసారాలు ద్వారా వీక్షంచారు. రాజకీయ ప్రముఖులు ఆలయాలను సందర్శించి పూజలు చేయడం జరిగింది. ఎంఇఎస్ కాలనీ వైష్ణవి మాత దేవాలయం వద్ద ఆయోద్య బాల రాముడి ప్రాణ ప్రతిష్ట నేపధ్యంలో పూజలు హోమాలు నిర్వహించారు. వెంకటాపురంలో స్థానిక కార్పొరేటర్ రాములు వారి ఉత్సవంలో పాల్గొన్నారు. భారతీయ జనతాపార్టీ, విహెచ్‌పి, భజరంగ్‌దళ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు.

**అయోధ్యలో శ్రీరామ మందిర ప్రాణ ప్రతిష్ట నియోజకవర్గంలోని ఆలయాలలో తలసాని పూజలు**

**బేగంపేట..** అయోధ్యలో శ్రీరామ మందిరంలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సనత్‌నగర్ నియోజకవర్గంలో మాజీ మంత్రి,సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పలు ఆలయాలలో సీతా రాములుకు పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. బేగంపేట డివిజన్ పరిధిలోని ఎస్పీరోడ్డు హనుమాన్ ఆలయంలో నిర్వహించిన పూజలలో తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహేశ్వరి,బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి,శ్రీనివాస్‌గౌడ్, ఆలయ కమిటీ వంకమామిడి ప్రవీణ్, ఆలయ అర్చకులు సి.బద్రీనాధాచార్యులు,శేషగిరిరావు(పాటిగడ్డ గిరి) బంతి నర్సింహా,తదితరులు పాల్గొన్నారు.

**భజరంగ్‌సేనా ఆధ్వర్యంలో గౌలిగూడ రామమందిరం వద్ద భక్తులకు అన్నదానం**

**బేగంబజార్..** అయోధ్యలో బలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్టాలో భాగంగా సోమవారం సోమవారం గౌలిగూడ రామమందిరం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త,బిజెపి నాయకులు రవి యాదవ్,రాజు,సునీల్‌యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. బాలవీర్ భక్త సమాజ్ దేవాలయంలో టిపివైసిసిఎల్ఎంసి నాయకులు దేవాలయంలో శ్రీరాముని, సీతా,లక్ష్మన్,హన్‌మాన్‌లకు టిపివైసిసిఎల్ఎంసి నాయకులు మురళీమోహన్ అశోక్‌సింగ్ ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు తీర్ధప్రసాదాలను అందచేశారు.

**శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో మేయర్ పూజలు**

**నిజాంపేట్..** నిజాంపేట్ విలేజ్ బస్టాప్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారికి సోమవారం మేయర్ కొలన్ నీలగోపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీరామ జన్మభూమి అయోధ్యలో శ్రీబాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ ప్రత్యక్ష ప్రసారాన్ని ఆలయ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్క్రీన్ ద్వారా వీక్షించి, సీతా రామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్ ధనరాజ్ యాదవ్ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, నిజాంపేట్ గ్రామ పెద్దలు, గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ఆలయాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి**

అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా సోమవారం నిజాంపేట్‌లోని వివిధ ఆలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో అభయాంజేయ స్వామి, శ్రీరామచంద్రస్వామి ఆలయాల ధర్మకర్త కొలన్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామచంద్రస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, అభయాంజనేయ స్వామి ఆలయంలో జరిగినటువంటి యాగంలో పాల్గొన్నారు. రాజీవ్ గృహకల్ప శివాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో, అన్నదాన కార క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే సైదప్ప బస్తీ, దుర్గగుడిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహం దగ్గర పోచమ్మ గుడిలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని దేవుని ఆశీస్సులు తీసుకున్నారు.

**వైభవంగా శ్రీరాముడి పట్టాభిషేకం**

**జీడిమెట్ల..** టివిఆర్ మోడల్ హై స్కూల్ అపురూపకాలనీనందు సోమవారం టివిఆర్ మేనేజింగ్ డైరెక్టర్ టి.వంశీ కృష్ణరెడ్డి ఆధ్వర్యంలో అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా శ్రీరామ పట్టాభిషేకం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శ్రీరాముడి ఇతిహాస చరిత్రని విద్యార్థిని విద్యార్థులు శ్రీరాముడు సీత భరతశతృఘ్నులు వీర హనుమాన్ వంటి వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. శ్రీరాముడి జననం నుండి పట్టాభిషేకం వరకు నృత్య రూపకం ద్వారా వివరించారు.

**నామాలగుండులోని వీరాంజనేయస్వామి దేవాలయంలో పూజలు**

**సికింద్రాబాద్..** ఆయోధ్యలో సోమవారం జరిగిన శ్రీరామచం ద్రమూర్తి విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా సీతాఫల్‌మండి నామాలగుండులోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ మాజీ చైర్మన్ కాచం రాము ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక పూజల్లో భక్తులు వందలాధిగా విచ్చేశారు. ఆలయంలో స్వామివారిని దర్శిం చుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సోమవారం సాయం త్రం 6:30గంటలకు ఆలయంలో హనుమాన్ చాలీసా, శ్రీరామ తారక మంత్ర పఠనము, అనంతరం హనుమాన్ సమేత శ్రీ సీతారామచంద్రస్వామి వారికి మహాహారతి నిర్వహించారు. అలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం జరిపారు.

**శాంతినగర్ రామాలయంలో ఘనంగా కన్నుల పండువగా సీతారాముల కళ్యాన మహోత్సవ వేడుక**

**తార్నాక..** అయోధ్య శ్రీరామ మందిర ప్రాణప్రతిష్ట సందర్భంగా శాంతినగర్‌లోని సితారామాంజనేయ స్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక స్క్రీన్‌పై అయోధ్య రాముడి ప్రాణప్రతిష్టను కన్నులార ప్రజలు వీక్షించారు. బిగ్‌స్క్రీన్‌పై చూస్తూ జై శ్రీరాం అంటూ భక్తిపారవశ్యంలో మునిగితేలారు. అనంతరం ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి యెడ్ల రామారావు, గౌరవ అధ్యక్షులు నేతిరాములు గుప్త భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీచైర్మన్ పంచముఖీ ప్రసాద్, ఉపాధ్యక్షులు మేడి అర్జున్‌రావు, కోషాధి కారి ఇంగు వెంకటేశం, సుదర్శన్ గౌడ్, కంద గట్ల స్వామి, సారమహేందర్, వెంకటేశ్వర చారి, ఉత్పల నర్సింగ్‌రావు, మహాకాళి ధరణితో పాటు బిజెపి నాయకులు శ్రీనివాస్ చారి, జమ్మికుంట వేణు తధితరులు పాల్గొన్నారు.



శ్రీరామ సామ్రాజ్యపట్టాభిషేక' కార్యక్రమం నిర్వహించిన దృశ్యం



రామారావునగర్ హనుమాన్ దేవాలయంలో అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ట సందర్భంగా పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు

**వివేకనగర్ ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ ఛాలిసా పారాయణాలు**

**చిక్కడపల్లి..** అయోధ్యలో రామ్‌లల్ల ప్రాణప్రతిష్ట సందర్భంగా వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ ఛాలిసా పారాయణాలు, రామతారక హోమం, రామభజన, అన్నదానం వంటి కార్యక్రమాలు ఆలయం ఈవో మాచర్ల దేవనాథం ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఈ అద్భుత కార్యక్రమాన్ని వీక్షించడానికి వీలుగా ఆలయంలో ఎల్ఈడీ టీవీ ఏర్పాటు చేయడంతో పెద్దసంఖ్యలో భక్తులు వీక్షించారు. ఈ కార్యక్రమంలలో భాగంగా ప్రముఖ గాయకుడు యర్రగొల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీరామ కీర్తనల గానం అద్భుతంగా సాగింది. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. సోమవారం రాత్రి ఆలయం వెలుపల దీపాల అలంకరణ జరిగింది. కార్యక్రమంలో బుగ్గాలక్ష్మిపతి శర్మ, కె.వెంకటాద్రి, ఆచారి పాల్గొన్నారు.

**నేత్రపర్వంగా 'శ్రీరామ సామ్రాజ్యపట్టాభిషేక' మహోత్సవం**

**చిక్కడపల్లి..** చిక్కడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం వీధిలో అయోధ్యలో రాములవారి ప్రాణప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకుని 'శ్రీరామ సామ్రాజ్యపట్టాభిషేక మహోత్సవం మాజీ కార్పొరేటర్ పలుస బాల్‌రాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం నేత్రపర్వంగా సాగింది. పెద్దసంఖ్యలో హాజరైన భక్తుల సమక్షంలో ఈ గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జై శ్రీరామ్, జైబోలో శ్రీరామచంద్రభగవాన్‌కీ జై వంటి నినాదాలతో తిరువీధులు మారుమ్రోగాయి. నేతాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్, బాలాజీ భక్తసమాజం, జువెల్లరీ అసోసియేషన్, శ్రీవేంకటేశ్వర ప్రింటర్స్, రామ్, లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పెద్దసంఖ్యలో హాజరైన భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రమోహన్‌గౌడ్, సాగర్, కేవల్ జైన్, వందనరాజు, కందూరి కృష్ణ, పాశం లక్ష్మణ్, రవి తదితరులు పాల్గొన్నారు. ఈ మహోత్సవం సందర్భంగా దీపాల అలంకరణ, ఊరేగింపు కార్యక్రమం నేత్రపర్వంగా సాగింది.

**రామారావునగర్‌లోని హనుమాన్ దేవాలయంలో..** అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం రామారావునగర్‌లోని హనుమాన్ దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు పాల్గొన్నారు.శ్రీరామచంద్రుడి జన్మభూమి అయోధ్యలో రామమందిరం నిర్మించాలన్న హిందువుల 5వందల ఏళ్ళ ఆకాంక్ష నెరవేరిందన్నారు. ప్రజలంతా ఎంతో సంతోషంగా ఆలయాలలో పూజలు నిర్వహిస్తూ సంబరాలు జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నియోజక వర్గం బీసీ సెల్ అధ్యక్షులు నాగుల సత్యం, రామారావునగర్ బస్తీ అధ్యక్షులు వెంకటయ్య యాదవ్, వెంకటరమణ, వేణు, సాంబ, లక్ష్మణ్, నర్సింహా, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

**చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు**

చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సింగారపు రమేశ్ ఆధ్వర్యంలో అయోధ్యలో శ్రీరాములవారి విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా పూజా కార్యక్రమానికి మ్యుఅతిథిగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరైనారు.

# రానున్నరోజుల్లో కుత్బుల్లాపూర్ మరింత అభివృద్ధి

**కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, జనవరి 22 ప్రభాతవార్త : రాష్ట్రంలోనే తిరుగులేని మెజార్టీతో గెలిపించిన బాధ్యత తనపై మరింత బాధ్యతను పెంచిందని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ డివిజన్ దత్తాత్రేయనగర్‌లో ఆయన స్థానిక మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్,డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్‌లతో కలిసి బస్తీ అంతటాపర్యటించారు. ఈసందర్భం గా సంక్షేమ సంఘ అధ్యక్షులు స్వామి వడ్ల, వెంకటాచారి, రాజు, అశోక్, హుస్సేన్, యాదగిరి యాదవ్, గోవర్థన్, శ్రీనివాస్, బాలస్వామి, నరహరిల ఆధ్వర్యంలో దత్తాత్రేయ నగర్‌లో పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు దశాబ్దాలుగా తనవెంటవుండి నడిపించడం ద్వారానే ఇంతటి విజయం సాధ్యమైందన్నారు. దత్తాత్రేయనగర్‌ను మరింత అభివృద్ధి చేస్తానని హామీఇచ్చారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలరు ఇందుకూరి సూర్యప్రభ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, సత్యనారాయణ రెడ్డి, నార్లకంటి బాలయ్య, సురేందర్‌రెడ్డి, రాముడు యాదవ్, అజయ్, సుధాకర్‌చారి, శ్రీను స్వామి గౌడ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. ప్రారంభంలోనే అయోధ్య శ్రీరామ విగ్రహప్రతిష్టాపన సందర్భంగా ఆయన కొబ్బరకాయకొట్టి ప్రత్యేక పూజలు చేశారు.



సారధి స్టూడియోలో జరిగిన శ్రీరాముని పూజ కార్యక్రమాల్లోపాల్గొన్న కన్‌జ్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం నేషనల్ సెక్రటరీ డాక్టర్ పి.వి.రవిశేఖర్ రెడ్డి

## పుట్టిన నేలకే తిరిగి వచ్చాడు

యూసుఫ్‌గూడ, జనవరి 22, ప్రభాతవార్త : రాములోరి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సారధి స్టూడియోలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో కన్‌జ్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం నేషనల్ సెక్రటరీ డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డి వేద పండితులతో కలిసి పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రామయ్య వచ్చేశాడని దాదాపు 5వందల ఏళ్ళ సుదీర్ఘ పోరాటం తర్వాత తాను పుట్టిన నేలకే తిరిగి వచ్చాడని బుడి బుడి అడుగులు వేసుకుంటూ 5ఏళ్ళ వయసు ఉన్న బాల రాముడిలా అయోధ్య మందిరానికి తిరిగి వచ్చాడని అన్నారు. రామ అని భక్తితో పిలిచే కోట్లాది హిందువుల కోసం చేతిలో విల్లుతో మొహంపై చిరునవ్వుతో పసిబాలుడిలా దర్శనం ఇస్తున్నారని పేర్కొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాటం కోసమే మన రామరాజ్యం పార్టీ



పార్టీ పోస్టర్ ఆవిష్కరిస్తున్న శివప్రసాద్, దినేష్, రామ్మోహన్

హైదరాబాద్, జనవరి 22,ప్రభాతవార్త: ఆయోధ్యలో రామమందిరం ప్రాణప్రతిష్ట జరిగిన రోజునే మనరామరాజ్యం పార్టీ ప్రారంభించడం హార్షనీయమని డాక్టర్ ముదిగొండ శివప్రసాద్ అన్నారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎంకెఎస్ దినేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది రాజకీయ పార్టీగా జాతీయ స్థాయిలో మంచి పేరు తెచ్చుకోవాలని ప్రజలకు దగ్గరై సమస్యలపై ఎప్పుడూ పోరాటాలు చేయాలని కోరారు. పార్టీ అధ్యక్షులు దినేష్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడడమే తనలక్ష్యమని ప్రజాసమస్యల సాధన కోసం ఎప్పుడు కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమానికి సభాధ్యక్షులుగా గాంధీ వ్యవహరించగా నారాయణరావు, ఏ.దేవేందర్, మూర్తి నర్సింహ్మారావు, శ్రీదేవి, సాధన వెంకటేశ్వరస్వామి, శ్రీనివాస్, మృదుల, శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ రామ శోభాయాత్రలు



శ్రీ రామచంద్రునికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,మందిరం నిర్వాహకులు,బిఆర్ఎస్ నాయకులు

మైలార్‌దేవ్‌పల్లి,జనవరి 22 ప్రభాతవార్త : అయోధ్యలో అత్యంత వైభవంగా జరిగిన శ్రీ రామ మందిరం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్‌దేవ్‌పల్లి, కాటేదన్, గగన్ పహాడ్,అత్తాపూర్, శివరాంపల్లితో పాటు పలు ప్రాంతాలలోని శ్రీ రామ మందిరాలలో భక్తులు భక్తి శ్రద్దలతో పూజలు జరిపారు.ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి,పలు పార్టీ నాయకులు శ్రీరామచంద్రుడికి పూజలు జరిపారు.పలు ప్రాంతాలలో శ్రీ రామ శోభా యాత్రలు జరిగాయి



ఘాన్సీబజార్‌లో నిర్వహించిన శ్రీ రామ శోభా యాత్రలో పాల్గొన్న చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్,హుస్సేనీఆలం సిఐ రవీందర్,బిజెపి నాయకులు రమేష్ అగర్వాల్, సత్య ప్రకాష్ తదితరులు

## పెండింగ్ పనుల నిధులు కేటాయించండి

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



నిధులు మంజూరు చేయాలని కోరుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 22, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గానికి సంబంధించి గతంలో శంకుస్థాపన చేసిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న పనులకు నిధులు మంజూరు చేయాలని సోమవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చీప్ సిటీ ప్లానర్ రాజేంద్రప్రసాద్ నాయక్, జిహెచ్ఎంసి కమీషనర్ మేయర్లకు వినతి పత్రాలను అందించారు. ఇందులో ప్రధానంగా ఐడియల్ చెరువు నాలాను కూకట్‌పల్లి బస్ డిపో వరకు విస్తరణ చేపట్టి రిటర్నింగ్ వాల్ నిర్మించాలని ఇక్కడ అనేక బస్తీలు కాలనీలతో పాటు స్వాన్ లేక అపార్ట్‌మెంట్ వాసులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రాబోయే వర్షాకాలం దృష్ట్యా త్వరితగతిన పనులు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ముళ్ళకత్వ చెరువు నుంచి కాముని చెరువు, మైసమ్మ చెరువు వరకు నాళాలను విస్తరించి రిటర్నింగ్ వాల్ ఏర్పాటు చేయాలని కోరారు. ఫతేనగర్ డివిజన్ ప్రభాకర్‌రెడ్డి నగర్ నుంచి ఫతేనగర్ వరకు గల మురుగునీటి నాలా విస్తరణ పనులు చేపట్టాలని తెలిపారు.

## క్రీడలు ఉద్యోగుల్లో స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

**వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్**



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్

తార్నాక, జనవరి 22 ప్రభాతవార్త: క్రీడలు ఉద్యోగుల్లో స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఓ.యూ వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. గణతంత్రదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఉస్మానియా యూనివర్సిటీ ప్లేగ్రౌండ్‌లో మూడు భోదనేతర ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడాపోటీలను వైస్ చాన్స్‌లర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల ఉన్నతి సంక్షేమానికి కృషి చేస్తున్నానని చెప్పారు. ఎన్జీవోస్, తుంతియా అధ్యక్షుడు బియ్యాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ఓ.యూలో పనిచేసే ఉద్యోగుల కోసం తమ మూడు సంఘాల ఆధ్వర్యంలో క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని చెప్పారు. క్రికెట్, షటిల్, క్యారమ్స్, టెన్నికాయిట్, వాలీబాల్‌తో పాటు ఇతర పోటీలను నిర్వహించి ఉద్యోగుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ, డీన్.ప్రొ.మల్లేశం, ప్రొ.సత్యనారాయణ, రాజేష్‌కుమార్, శ్రీరాములు, వీరయ్య, ఉద్యోగ సంఘాల నేతలు రవి, రాగరాజారావు, విజయ్‌కుమార్, శివ శంకర్, అక్బర్ బేగ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి

**ఈనెల 29న ఛలో కడప : ఎంపి ఆర్.కృష్ణయ్య**



ఛలో కడప పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆర్.కృష్ణయ్య,గుజ్జకృష్ణ, వీరభద్రయ్య

హైదరాబాద్, జనవరి 22,ప్రభావార్త: కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలల్లో బిసిఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రంలో ఖాళీగా ఉన్న 16లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టాలని బిసిసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం విద్యానగర్‌లోని బిసిభవన్‌లో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఈనెల 29న నిర్వహించనున్న "ఛలోకడప "పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించడానికి పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ బిల్లు పెడతామన్నారు. బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టడానికి చట్టపరమైన ,రాజ్యంగపరమైన ,న్యాయపరమైన అవరోధాలు అడ్డంకులు లేవన్నారు. ఈకార్యక్రమంలో వీరభద్రయ్య,నీలవెంకటేష్, రామకృష్ణ, రాజ్‌కుమార్, నందగోపాల్, ఉదయ్‌నేత, నాగుల శ్రీనివాస్, జయంతి, వాణిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పూజ కార్యక్రమంలో పాల్గొన్న మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి నాయకులు

